ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 02.07.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 5 దేశాల పర్యటనలో భాగంగా మొదట ఘనా లోని అక్రాకు చేరుకున్నారు.

2. దేశంలోని మాదకద్రవ్య ముఠాల కుట్రలు నిర్వీర్యం చేసి, యువతను రక్షించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

3. గత 11 సంవత్సరాల్లో తీవ్ర మార్పును తీసుకొచ్చిన ప్రజా కేంద్రీకృత విధానాలు, పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పార్టీ నాయకులను, శ్రేణులను కోరారు.

4. బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్ , ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌క్రికెట్ మ్యాచ్ ఈరోజు ప్రారంభమైంది.

**PM VISIT-GHANA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఉదయం ఘనా, ట్రినిడాడ్ టోబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా 5 దేశాల పర్యటకు బయలుదేరి వెళ్లారు. మొదటి దశలో మోదీ ఘనా లోని అక్రాకు చేరుకున్నారు. గత 3 దశాబ్దాల్లో పశ్చిమ ఆఫ్రికా దేశంలో భారత ప్రధానమంత్రి చేస్తున్న మొదటి పర్యటన ఇది. ఘనా అధ్యక్షులు జాన్ మహామాతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారం, వ్యవసాయం, రక్షణ, డిజిటల్ మౌలిక

సదుపాయాల వంటి రంగాలపై దృష్టి సారిస్తారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషన్ పునరుద్ధరణ, సాంస్కృతిక మార్పిడి, ఆయుర్వేద రంగాల్లో సహకారంతో సహా అనేక ఒప్పందాలు కుదుర్చుకుంటారని భావిస్తున్నట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ట్రినిడాడ్ టోబాగో కు బయలుదేరి వెళతారు.

**NSD**

**SHAH-DRUG CARTEL**

దేశంలోని ప్రతి మాదకద్రవ్య ముఠాల కుట్రలను నిర్వీర్యం చేసి, యువతను రక్షించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రపంచ మాదకద్రవ్య ముఠాను చేధించినందుకు మాదకద్రవ్యాల నియంత్రణ బ్యూరో సంబంధిత ఇతర సంస్థలను మంత్రి అభినందించారు. నాలుగు ఖండాలు, 10 కంటే ఎక్కువ దేశాల్లో పని చేస్తున్న ఈ ముఠాపై అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు కఠిన చర్యలు ప్రారంభించాయని అమిత్ షా చెప్పారు. ఈ ముఠాలు ఉపయోగించే క్రిప్టో చెల్లింపులు, అనామక డ్రాప్ షిప్పర్ల వంటి అధునాతన పద్ధతులను దేశంలోని ఏజెన్సీ లు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని చెప్పారు.

**NSD**

**MANDAVIYA ELI:**

ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం పథకం ద్వారా రాబోయే నాలుగు సంవత్సరాలలో ఉద్యోగులు , యజమానులకు లక్ష కోట్ల రూపాయలు అందించనున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ మంత్రి... ఈ పథకం ప్రభుత్వ ఉపాధి కేంద్రీకృత విధానం ఫలితం గా అమలు జరుగుతోందని అన్నారు. ఈ పథకం కింద, కొత్తగా ఉద్యోగం పొందిన ఏ యువకుడికైనా సంవత్సరానికి రెండుసార్లు ఏడు వేల ఐదు వందల రూపాయల చొప్పున అందజేస్తామని తెలియజేశారు.

**సౌండ్ బైట్ ... మాండవీయ**

**NSD**

**GADKARI-GREENFIELD**

రాజస్థాన్ లోని 66.91 కిలో మీటర్ల పొడవైన నాలుగు లేన్ల గ్రీన్ ఫీల్డ్ బండికుయ్ స్పర్ 2 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చుతో విజయవంతంగా పూర్తి చేసినట్లు కేంద్ర రోడ్డు, రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ గ్రీన్ ఫీల్డ్ మార్గం వల్ల ఢిల్లీ – జైపూర్ల మధ్య ప్రయాణ సమయాన్ని 45 నిమిషాల పాటు తగ్గించి, మూడు గంటల్లో పూర్తి చేస్తుంది.

**NSD**

**BREAK....**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**RAJNATH**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో గత 11 సంవత్సరాల్లో తీవ్ర మార్పును తీసుకొచ్చిన ప్రజా కేంద్రీకృత విధానాలు, పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని రక్షణ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు రాజ్ నాథ్ సింగ్ పార్టీ నాయకులను, శ్రేణులను కోరారు. పాట్నా లోని జ్ఞాన్ భవన్ లో ఈరోజు జరిగిన పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రాజ్ నాథ్ సింగ్...

**సౌండ్ బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**CM-DOCTORS:**

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న డాక్టర్లు, విదేశాల్లో స్థిరపడ్డ భారత సంతతి డాక్టర్లు సంవత్సరంలో ఒక వారం పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఒక వారం పాటు సేవలందించినా రోగుల జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. హైదరాబాద్,

బంజారాహిల్స్ లో ఈరోజు 300 పడకల AIG ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేసి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అమెరికా, బ్రిటన్, తదితర దేశాల్లో పని చేసే డాక్టర్లు స్వగ్రామంలో తల్లిదండ్రులను పరామర్శించడానికి వచ్చినప్పుడు ఒక్క నెల పాటు రోగులకు సేవలందిస్తే వారిపై ఎంతో మంచి ప్రభావం పడుతుందన్నారు.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

AIG ఆసుపత్రుల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... సికింద్రాబాద్, సెంట్రల్ హైదరాబాద్ నివాసుల దీర్ఘకాల విజ్ఞప్తి మేరకు బంజారాహిల్స్ AIG ఆసుపత్రి సిద్ధమైందని తెలిపారు.

**PN**

**ACCIDENT:**

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా, పాశ మైలారంలో సోమవారం నాడు సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఆ సంస్థ కోటి రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఈ ఘటనలో 40 మంది ఉద్యోగులు మరణించారని, మరో 33 మంది గాయపడ్డారని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఈ ఘటనపై దర్యాప్తుకు సహకరిస్తామని చెప్పారు. మృతులకు కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం, గాయపడిన వారికి పూర్తి వైద్య సహాయం, పునరావసం కల్పిస్తామని సంస్థ తెలిపింది. ఈ ప్రమాదానికి కర్మాగారం లోని రియాక్టర్ పేలుడు కారణమని మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని కంపెనీ  స్పష్టం చేసింది. ఈ కర్మాగారంలో 90 రోజుల పాటు కార్యకలాపాలు నిలిచిపోతాయని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

**PTC, SR**

**CRICKET:**

బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్ వేదికగా 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా రెండో టెస్ట్ మ్యాచ్ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ప్రారంభమైంది. ముందుగా టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు

బౌలింగ్ ఎంచుకుంది. భారత్ తరుపున యశస్వి జైస్వాల్ , కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ను ప్రారంబించారు. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 2 వికెట్ల కోల్పోయి 127 పరుగులతో ఆడుతోంది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ 75 పరుగులతోనూ, కెప్టెన్ శుభ్ మన్ గిల్ 17 పరుగులతోనూ క్రీజ్ లో ఉన్నారు.

**NSD**

## ICMR, AIIMS - COVID VACCINE STUDY

మన దేశంలో హఠాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కోవిడ్ 19 వ్యాక్సిన్ లకు మ ధ్య ఎటువంటి సంబంధం లేదని భారత వైద్య పరిశోధనా సమితి నిర్వహించిన పరీక్షల్లో స్పష్టమైందని కేంద్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తెలియజేశారు. కోవిడ్ అనంతర కాలంలో హఠాత్తుగా మరణాలు సంభవించడం గురించి , అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ , జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం అధ్యయనాలు నిర్వహించాయని తెలిపారు. భారత్లో తయారు చేసిన కోవిడ్ 19 వ్యాక్సిన్లు సురక్షితమై నవని, అవి సమర్ధవంతమైన ఫలితాలు ఇచ్చాయని, మంత్రిత్వ శాఖ తెలియజే సింది. హఠాత్తుగా గుండె ఆగి సంభవించే మరణాలకు అనేక కారణాలు ఉండవచ్చని జన్యు కారణాలు , జీవనశైలీ, అంతకు ముందు ఉన్న దీర్ఘకాలిక వ్యాధులు కోవిడ్ అనంతరం తలెత్తిన వివిధ రకాల సమస్యలు కారణం కావచ్చునని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

## PM VISIT-GHANA

Prime Minister Narendra Modi has embarked on a five-nation visit to Ghana, Trinidad and Tobago, Argentina, Brazil, and Namibia this morning. In the first leg, Mr. Modi will undertake a visit to Ghana. This will be the

first visit to the West African nation by an Indian Prime Minister in the last three decades. In his departure statement, Prime Minister Modi emphasised that Ghana is a valued partner in the Global South and plays a significant role in the African Union and the Economic Community of West African States.

**V/C-ALOK RAI**

PM Modi lands in Accra this evening, where he will receive a ceremonial welcome and Guard of Honour. This visit comes early in Ghanaian President John Mahama's tenure. Both leaders are expected to focus on continuity and deepening bilateral ties. High-level talks will take place at the Jubilee House presidential palace, built with Indian assistance. Key discussions include economic cooperation, agriculture, defence, digital infrastructure, and establishing a regional vaccine hub for West Africa. Several agreements are expected, including the renewal of the Joint Commission, cultural exchange programs, and collaboration in Ayurveda and standards. Leaders will also engage in discussion on regional and global matters, followed by a joint press briefing. The day will conclude with a State Dinner hosted by President Mahama. This trip aims to reaffirm India's longstanding friendship with Ghana and strengthen its engagement with the Global South. ***Alok Rai, Akashvani News, Accra.***

**<><>ALOK RAI/ACCRA/MAIL/1320 HRS**

**SANJIO** **EP-I**

**02.07.2025**

**SHAH-DRUG CARTEL**

Union Home Minister Amit Shah has said that the government is determined to dismantle every drug cartel and protect youth. He congratulated the Narcotics Control Bureau and all agencies on busting a global drug cartel. Mr. Shah said the probe set a stellar example of multi-agency coordination, resulting in eight arrests and seizures of five consignments while triggering crackdowns in the US and Australia against the ring that operates across four continents and over 10 nations. He said, country's agencies are constantly monitoring sophisticated modes like crypto payments and anonymous drop shippers used by these gangs.

In one of the most far-reaching crackdowns against the illegal pharmaceutical drug trade, the Narcotics Control Bureau has successfully dismantled a transnational drug trafficking syndicate. The syndicate used encrypted digital platforms, drop shipping models, and cryptocurrency to

smuggle controlled medicines across four continents.

**<><><> Bhupendra/1817**

## GADKARI-GREENFIELD

Road Transport and Highways Minister Nitin Gadkari today said that 66.91 kilometers long four lane greenfield Bandikui spur has been successfully completed with the cost of over two thousand crore rupees. In a social media post, Mr. Gadkari said, this strategically significant project provides direct, access-controlled connectivity between the Delhi-Vadodara Expressway and Jaipur. He added that it will address the lack of a direct route that previously compelled commuters to take longer, fuel-intensive journeys. The Minister highlighted that the new spur is expected to reduce travel time between Delhi and Jaipur from three hours 45 minutes to just three hours, significantly improving mobility and easing congestion on NH-48 and NH-21.

**<><><> Bhupendra/1603 HRS**

## BIHAR-RAJNATH BJP

Senior BJP leader and Defence Minister Rajnath Singh today exhorted party leaders and workers to spread mass awareness about the people centric policies and projects of Prime Minister Narendra Modi led government which brought a drastic change in the life of people during the last 11 years. Mr. Singh was addressing the BJP State Working Committee meeting at Gyan Bhawan in Patna.

**[(null) - 1805 RAJNATH ON DEFFENCE - ]**

## CM-DOCTORS:

Chief Minister Revanth Reddy appealed to doctors working at corporate hospitals in State and Indian-origin doctors settled abroad, to dedicate at least one week every year to serve at government hospitals in the State. He said even a week of their time spent at a government hospital in Telangana can change lives. He was addressing the gathering at the inauguration of a new 300-bed AIG Hospitals facility in Banjara Hills in Hyderabad today. He highlighted doctors based in the US, UK, and other countries often return home to visit their families, and even a single in-person consultation during such visits can significantly impact patients.

The Chief Minister outlined government's roadmap for strengthening public healthcare, with five new TIMS hospitals currently under progress including Osmania General Hospital in Goshamahal. He said all the three TIMS, NIMS expansion and the Warangal hospital will be ready by December 2025. D. Nageshwar Reddy, chairman of AIG Hospitals, said the new Banjara Hills branch is a response to longstanding requests from residents of Secunderabad and central Hyderabad.

**ACCIDENT:**

Sigachi Industries Limited today announced an ex gratia of 1 crore rupees to families of those who were killed in accident at its Unit at Pashamylaram facility in Sangareddy district on Monday. In a statement, the company said the accident had resulted in loss of 40 employees and left 33 others injured. The management stated it will offer support to families and cooperating with ongoing investigation and regulatory compliance processes. It assured that families of deceased would receive one crore rupees as ex-gratia compensation, while those injured would be provided full medical care and rehabilitation support. The company clarified that accident was not caused by a reactor explosion at the plant, as mentioned in sections of the media. The firm added that operations at the Pashamylaram plant would remain suspended for approximately 90 days. Meanwhile, one more body of a worker was recovered at the blast site this afternoon, taking the number of recovered bodies to 37. Superintendent of Patancheru government hospital Srinivas Reddy said total number of bodies brought in from blast site stands at 37 as of today.

## REV. ICMR, AIIMS - COVID VACCINE STUDY (WITH VC)

Union Minister of Health and Family Welfare said that extensive studies by the Indian Council of Medical Research (ICMR) and All India Institute of Medical Sciences have conclusively established no linkage between COVID-19 vaccines and sudden deaths among adults post-COVID-19. The Ministry noted that studies conducted by ICMR and the National Centre for Disease Control (NCDC) affirm that COVID-19 vaccines in India are safe and effective, with extremely rare instances of serious side effects. The incidence of sudden cardiac deaths can result from a wide range of factors, including genetics, lifestyle, pre-existing conditions, and post-COVID complications. The ICMR and NCDC have been working together to understand the causes behind sudden, unexplained deaths, especially in

young adults between the ages of 18 and 45 years. Our correspondent reports that to explore this, two complementary studies were undertaken using different research approaches-one based on past data and another involving real-time investigation.

**CRICKET**

In Cricket, India were 98 for 2 against hosts England at lunch on day one in the second test of the Anderson-Tendulkar Trophy series at Edgbaston in Birmingham. Earlier, Hosts won the toss and opted to bowl. Team India made three significant changes to their playing XI. Jasprit Bumrah has been rested, paving the way for pacer Akash Deep to make his debut. Meanwhile, England has announced an unchanged XI for the second Test. In the first Test of the five match series, England defeated India by five-wickets to lead 1- nil at Headingley.